


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :86 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ సోమవారం 05 జనవరి 2026

# 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం: ప్రధాని మోదీ

**-వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్**

**-క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ**

**-భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు**

భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. ;టీమ్ ఫస్ట్; అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి



కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

# కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తా

## -సీఎం చంద్రబాబు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్‌ఎల్‌ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ‹నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు‹ అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.



# మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశాం

**భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్**

**ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి అని వ్యాఖ్య**

**మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి**

**వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్**



విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, ‹మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం‹ అని వివరించారు.

ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి


**- భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం: సీఎం చంద్రబాబు**

**- భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం-వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం**

**-2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం**

**-రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు**

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు



# తెలంగాణ ప్రయోజనాలకు భిన్నంగా తాను ఎప్పటికీ వ్యవహరించను

**-తనకు సొంత ప్రాంత ప్రయోజనాల తర్వాతనే పార్టీ అని పేర్కొన్న రేవంత్ రెడ్డి**

గోదావరిఉబనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రతిపక్షలు చేస్తున్న ఆరోపణలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ఘాటుగా సమాధానమిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా తాను ఎప్పటికీ వ్యవహరించనని స్పష్టం చేస్తూ, గత పాలకుల నిర్ణయాలే నేటి వివాదాలకు కారణమని వివరించారు. నీళ్లు ఉ నిజాలు అనే అంశంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు, కృష్ణా జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలంటూ 2016లోనే జల్‌శక్తిశాఖ సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ చెప్పిన మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన చేశారని పేర్కొన్నారు. కేంద్ర జల్‌శక్తిశాఖ నిర్వహించిన సమావేశాలకు కేసీఆర్ రెండు సార్లు హాజరయ్యారని గుర్తుచేశారు. కృష్ణా జలాల పంపకాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించి, ట్రైబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకూ అదే కొనసాగిస్తామని సంతకం చేశారన్నారు. 2020లో వాటా పెంచుకునే అవకాశం వచ్చినా అప్పటి ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు.

నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాతనే పార్టీ. అందుకే అప్పట్లో బయటకు వచ్చా. సీఎం కుర్చీలో కూర్చొని తెలంగాణకు అన్యాయం జరిగేలా నేను ఎప్పుడూ ప్రవర్తించను” అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర తమదేనని తెలిపారు. ఆ పనులు నిలిపివేస్తేనే చర్చలకు వస్తామని స్పష్టమైన షరతు పెట్టామని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిజంగా ఆగిందో లేదో నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చని సవాల్ విసిరారు.



“చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. ఇదే నా కమిట్‌మెంట్. దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. తెలంగాణకు అన్యాయం జరగనివ్వను” అని సభలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంగా ప్రకటించారు.

# మార్చి 5న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

### అక్రమ కేసులు ఎత్తి వేయాలి -తాడేపల్లి ఎంటిఎంసి కార్యాలయం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపిన జలిల్









మంగళగిరి–అక్షరవిజేత
కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షలు షేక్ జలీల్ అన్నారు. ఆదివారం తాడేపల్లి ఎంటిఎంసీ కార్యాలయం ముందు డాక్టర్. బి. ఆర్.అంబేద్కర్,ఏకలవ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో జలీల్ మాట్లాడుతూ కేంద్రం నుంచి కూటమి ప్రభుత్వం నుంచి వేల లక్షల రూపాయలు అమరావతి పేరుతో తీసుకోవచ్చారని ఇంతవరకు అమరావతికి రాజధాని కి ఖర్చు పెట్టింది ఏమీ లేదని విమర్శించారు.అమరావతి రైతులకు కనీసం ప్లాట్స్ కూడా కేటాయించటంలేదని ఆన్నారు. అధికారంలోకి రాక ముందు కుటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆన్నారు. కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు.వచ్చే ఎన్నికల్లో మంత్రి నారా లోకేష్ మంగళగిరిలో గెలిచే ప్రసక్తి లేదని అన్నారు. అమరావతి అభివృద్ధి పేపర్ల కి పరిమితమైందని విమర్శించారు.
అనుకున్న స్తాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో ముస్లింలపై జరిగే దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు.
ముస్లింల పైన అక్రమంగా కేసులు అక్రమ కేసులు అరెస్టులు అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 5న భారత్ బంద్ కు పిలుపు ఇస్తున్నామని ఆన్నారు.వివిధ
రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపార సంస్థలు, లారీ యజమానులు ప్రజలు
సహకరించాలని బంద్ ను
జయప్రదం చేయాలని పిలుపు
నిచ్చారు.ఈ కార్యక్రమంలో
నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని నిర్మూలించేది విద్య మాత్రమే

గోపాలపురం అక్షర విజేత,
గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన పాముల రమణమ్మ తిరుపతయ్య దంపతుల ద్వితీయ కుమార్తె అభినయశ్రీ ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఎంబిబిఎస్ సీట్ రాజమహేంద్రవరం జిఎస్ఎల్ వైద్య కళాశాలలో పొందింది.అయితే విషయం తెలుసుకున్న రాష్ట్ర క్రీడ సాధికారిత సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్




ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ లు ఆదివారం పోలవరం మండలం చేగుండపల్లిలో ఉన్న వారి క్యాంప్ కార్యాలయంలో అభినయశ్రీ ను అభినందించి ఘనంగా సన్మానించారు.అంతేకాకుండా ఆ అమ్మాయి ఎంబీబీఎస్ చదువు నిమిత్తం తక్షణ సహాయంగా పదివేల రూపాయలు అందజేశారు.అలాగే ఎంబిబిఎస్ చదువు పూర్తయ్యే వరకు సంవత్సరానికి ?10,000 మించి ఆర్థిక సహాయాన్ని ప్రతి ఏటా అందిస్తామని జగదీశ్వరి నాయక్ దంపతులు హామీ ఇచ్చారు.అభినయశ్రీ పదవ తరగతి,ఇంటర్మీడియట్,నీట్,ఎంసెట్ పరీక్షలలో సాధించిన మార్కులను తెలుసుకుని ముందు ముందు మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు.ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం అన్నారు.అలాగే ఇంటర్మీడియట్లో డేస్కాలర్ గా ఉండి 987/1000 మార్కులు సాధించడం అలాగే ఎంసెట్లో 1750 ర్యాంక్ రావడం సామాన్యమైన విషయం కాదన్నారు.మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎంబీబీఎస్ కోర్సును దిగ్విజయంగా పూర్తి చేసుకుని మంచి వైద్యురాలిగా స్థిరపడి పేద బడుగు బలహీన వర్గాల వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అభినయశ్రీకు ఈ దంపతులు సూచించారు.ఈ సందర్భంగా అభినయశ్రీ మాట్లాడుతూ చిన్న వయసు కలిగిన తనను సన్మానించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర జెండా ఊపి ప్రారంభించిన మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్, వాల్మీకి బి లక్ష్మన్న

అక్షర విజేత మంత్రాలయం:
శృంగేరి నుంచి మంత్రాలయం వరకు జల జాగృతి – జన జాగృతి నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర మంత్రాలయం వరకు వచ్చింది.
మంత్రాలయంలో హెచ్ఆర్బి కళ్యాణమంటపం దగ్గర మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షలు వాల్మీకి బి లక్ష్మన్న, జనసేన పార్టీరాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు జెండా ఊపి ప్రచార రథన్ని ప్రారంభించారు. ఈ బృందానికి నాయకత్వం వహించిన బసవరాజు పాటిల్ మీరాపూర్, మహిమ పాటిల్,




లలిత రాణి, రంగదేవర రాయలు ఉన్నారు. కలుషితమవుతున్న సందర్భంగా ఆ యొక్క నీటిని పవిత్రతను రాబోయే తరాలకు అందించాలని ఉద్దేశంతో ఈ పాదయాత్ర పెట్టడం జరిగింది. రాష్ట్రీయ స్వాభిమాన ఆందోళన అధ్యక్షలు బసవరాజు పాటిల్ మీరాపూర్ నాయకత్వన పాదయాత్ర నడిచింది.
ఈ పాదయాత్రలో రాజమాత లలితా రాణి, రంగా దేవరాయలు, ఆనందం మల్లిగా వాడ, పవన్ కుమార్, సంతోష్ కేలోజీ, పి ఆంజనేయులు, కుమారస్వామి, ఎమ్మినూరు బిజెపి కోఆర్డినేటర్ తొగట నరసింహులు, మరియు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ రాఘవుడి మఠం నందు తమకూరు లో సిద్ధ గంగ మఠం పీఠాధిపతి శ్రీ సిద్దలింగ మహాస్వామి

అక్షర విజేత మంత్రాలయం: తుమకూరులోని శ్రీ సిద్ధగంగ మఠం ప్రస్తుత పీఠాధిపతి శ్రీ సిద్ధలింగ మహాస్వామి వారి రాక సందర్భంగా, మఠం తరపున సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీ సిద్ధలింగ స్వామి వారు శ్రీ మంచాలమ్మ దేవి మరియు శ్రీ రాయల వారి దర్శనం చేసుకున్నారు.శ్రీ స్వామి వారికి



మరియు వారి శిష్య పరివారానికి శ్రీ మఠం తరపున సన్మానం జరిగింది
శ్రీ సిద్ధలింగ స్వామి వారు మా గోసంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మేనేజర్



# సీమ ద్రోహి సీఎం నారా చంద్రబాబు నాయుడు

### -మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

అక్షర విజేత మంత్రాలయం :
తెలంగాణ అసెంబ్లీ లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చరిత్ర లో సీమ ద్రోహి గా నిలిచిపోతారని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు పాలనలో అమరావతి తప్ప సీమ ప్రాంతానికి నిధులు, ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాయలసీమ కు సాగునీటిని అందించే విషయం లో తెలుగు రాష్ట్రాల సీఎం లు కుమ్మక్కై తీవ్ర అన్యాయం కు పాల్పడుతున్నారన్నారు. వారి స్వలాభం కోసం రాయలసీమ ప్రజల జీవనాడిగా చెప్పుకునే కృష్ణ జలాలు రాకుండా అడ్డుకట్ట వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండిస్తున్నాం. ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబు ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే లు, మంత్రులు రాజీనామా చేయాలి. రాష్ట్రానికి, రాయలసీమ కు ద్రోహం చేస్తున్న ప్రభుత్వం లో మంత్రులు గాను, ఎమ్మెల్యేలు గాను కొనసాగడానికి ఎలాంటి నైతిక హక్కు లేదని ప్రజల ప్రయోజనాలు కాపాడలేని వీళ్లంతా చరిత్ర హీనులుగా మిగిలి పోతారని ఎమ్మెల్యే వివరించారు. జగన్ మోహన్ రెడ్డి కి పేరు వస్తుందని గత ప్రభుత్వం లో చంద్రబాబు తెలంగాణలో ఉన్న టీడీపీ కార్యకర్తల ద్వారా కేసులు వేయించి అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు.

# ఎమ్మెల్యే ని గెలిచిన జడ్పీ చైర్పర్సన్

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆదివారం మర్యాదపూ ర్వకంగా కలుసుకున్నారు. సందర్భంగా జిల్లా పరిషత్ నిధులతో ప్రస్తుతం నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షంచారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, త్రాగునీటి సదుపాయాలు వంటి కీలక పనులు వేగవంతంగా పూర్తి చేయాలని వారు అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధిని మరింత బలోపేతం చేసే విధంగా జిల్లా పరిషత్ ద్వారా చేపట్టవలసిన కొత్త పనులు, ప్రజల



అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టాల్సిన ప్రాధాన్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు నాణ్యమై న మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారం తో నియోజకవర్గం లో అభివృద్ధి పనులను సమన్వయంతో అమలు చేస్తూ, జిల్లా పరిషత్ నిధులు సద్వినియోగం అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు

# మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో సినీ డైరెక్టర్ తేజ

### - తేజ ను తేనెటీ విందుకు పిలుపునిచ్చిన జిల్లా టిడిపి మాజీ అధ్యక్షలు పాలకుర్తి తిక్కారెడ్డి

అక్షర విజేత మంత్రాలయం:
అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి ఇంటిలో తేనెటి విందుకు హాజరైన సినీ డైరెక్టర్ తేజ. సినీ డైరెక్టర్ తేజ ను సాధారణంగా ఆహ్వానించిన పాలకుర్తి తిక్కారెడ్డి కుటుంబ సభ్యులు.



ప్రముఖ్య సినిమా డైరెక్టర్ తేజ మంత్రాలయం, ఎమ్మిగనూరు లో పర్యటించారు. మొదటిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షలు పాలకుర్తి తిక్కారెడ్డి తో కలిసి సినీ డైరెక్టర్ తేజ మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం సందర్శించి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మఠం పీఠాధిపతి తో ఆశీర్వాదం తీసుకుని మొక్కులు తీర్చుకున్నారు.తర్వాత ఎమ్మిగనూరు లో పాలకుర్తి తిక్కారెడ్డి ఇంటిలో తేనెటి



విందుకు హాజరయ్యారు. వారికి పాలకుర్తి తిక్కారెడ్డి కుటుంబ సభ్యులు సాధారణంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి,బాపురం సుధీర్ రెడ్డి,పన్నాగ వెంకటేశప్ప స్వామి,వ్యాసరాజస్వామి, మాధవరం అమర్నాథ్ రెడ్డి, విజయ రామిరెడ్డి, వట్టేప్ప నరసింహులు, రామకృష్ణ, యోబు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు టౌన్ నందు రేఖ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి





అక్షర విజేత ఎమ్మిగనూరు:
కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టౌన్ సమీపంలో పెద్ద పార్కు దగ్గర నూతనంగా నిర్మించిన రేఖ హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాస్పిటల్ ప్రాంగణాన్ని సందర్శించి, అవుట్ పేషెంట్ విభాగం, కన్సల్టేషన్ రూములు, ఆపరేషన్ థియేటర్ (ఓ టి) తదితర సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా హాస్పిటల్ నిర్వహణ ఉండాలని సూచించారు.
అనంతరం హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది మరియు యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజారోగ్య సేవల్లో ఈ సంస్థ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షంచారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన

## -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు- 900 మందికి పైగా తరలివచ్చిన రోగులు

## - ఉచితంగా కంటి పరీక్షలు, మందుల పంపిణీ- పేదల సేవలో ముందుంటాం - ఎమ్మెల్యే ఇంటూరి

## భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తాం

## -సభా వేదికపై ఎమ్మెల్యే కుమారుడు సందీప్ పుట్టినరోజు వేడుకలు
















కందుకూరు

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరులో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం సూపర్ సక్సెస్ అయ్యింది. కందుకూరు నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గం కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. పెదకాకాని శంకర నేత్రాలయ వారి సహకారంతో ఏర్పాటుచేసిన శిబిరంలో 950 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేశారు. మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించగా, వారందరినీ పెదకాకాని శంకర నేత్రాలయకు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు.

**శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా ఈ నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, అధికారులు, టిడిపి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడే సభా వేదికపై సందీప్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేకును సందీప్ కట్ చేయగా, అక్కడికి వచ్చిన వారంతా సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి నేత్రవైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

**పేదల సేవకు ప్రాధాన్యత**

వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోయిన ప్రస్తుత సందర్భంలో, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వెనుకబడ్డ కందుకూరు ప్రాంతంలో భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈసారి అన్ని వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా మల్టీ స్పెషాలిటీ శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. అంచనాలకు మించి భారీగా ప్రజలు తరలివచ్చి, వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే నాగేశ్వరావు సంతోషం వ్యక్తం చేశారు. చివరిగా వైద్య శిబిరంలో సేవలందించిన డాక్టర్లు, ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వాలంటీర్లుగా సేవలందించిన పట్టణ ఆర్యవైశ్యులు, టిడిపి మహిళా కార్యకర్తలు, పార్టీ నేతలకు ఆయన అభినందనలు తెలిపారు.

**900 మందికిపైగా పరీక్షలు**

ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరంలో 950 మందికి పైగా రోగులు పరీక్షలు చేయించుకున్నారు. వారిలో ఎక్కువమందికి కంటి పరీక్షలు నిర్వహించి చుక్కల మందు అందించారు. మిగిలిన వారిలో 400 మందికి కంటి అద్దాలు అవసరమని తేల్చారు. వారందరికీ ఎమ్మెల్యే గారు సొంత ఖర్చుతో కంటి అద్దాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 250 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు నిర్ధారించగా, వారందరినీ రాబోయే రెండు మూడు రోజుల్లో పెదకాకానిలోని శంకర నేత్రాలకు తరలించి ఆపరేషన్లు చేయించబోతున్నారు, అనంతరం అక్కడే రెండు రోజులపాటు చికిత్స చేసి, తిరిగి రోగులను ఇంటిదగ్గర సురక్షతంగా దించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.కాగా వైద్య శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , శంకర నేత్రాలయ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, స్థానిక వైద్యారోగ్య సిబ్బంది, టిడిపి మహిళా కార్యకర్తలు, వాలంటీర్లుగా సేవలందించిన పట్టణ ఆర్యవైశ్య సోదరులను ఘనంగా సత్కరించారు. తొలి విడతగా 15 మంది రోగులను కంటి ఆపరేషన్ నిమిత్తం శంకర్ నేత్రాలయ హాస్పిటల్ కు బస్సులు తీసుకువెళ్లారు. శిబిరానికి విచ్చేసిన రోగులందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ పోలీస్ అధికారి వి. బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ కే అనూష, కందుకూరు ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ ఇంద్రాణి, జిల్లా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, పీహెచ్ యం ఉన్నం పద్మావతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, రూబీ, కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మరాజ్యం, అశ్వినిరాణి, అఖిల, బెజవాడ ప్రసాద్, నల్లూరి సూర్యనారాయణ, చల్లా మహేంద్ర మరియు నియోజకవర్గంలో టిడిపి నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

---

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన







కందుకూరు,

కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా కందుకూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో వైద్యులు రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి పెదకాకాని తీసుకువెళ్లి ఆపరేషన్లు చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు ఈ నేత్రవైద్య శిబిరానికి కందుకూరు నియోజవర్గంలోని అనేక గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అంతకుముందు సందీప్ పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును సందీప్ కట్ చేశారు. వివిధ వర్గాల ప్రజలు, నాయకులు, ప్రజలు సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.













## సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకల్లో పాల్గొన్న వై.పండరి

నారాయణ ఖేడ్)నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో 195వ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వై పండరి అనుముల తుకారాం సీనియర్ జర్నలిస్టు విట్టల్ విట్టల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా

## విద్యార్థులకు కాపీలు ,పెన్నులు పంపిణీ చేసిన సర్పంచ్

నాగల్ గిద్ద)నాగల్ గిద్ద మండల పరిధిలోని ముక్తపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు శెట్టి అధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముక్తపూర్ గ్రామ నూతన సర్పంచ్ సుభాస్ చంద్రబోస్ పాల్గొని విద్యార్థులకు లెక్కల కాపీలు, పెన్నులు బహుకరించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబు శెట్టి ని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.సర్పంచ్ సుభాస్ చంద్రబోస్ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికోసం అలుపెరగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సామాజిక కార్యకర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్, జ్ఞానేశ్వర్,ఉపాధ్యాయులైన సంగమేశ్వర్, లింగమేశ్వర్ పాల్గొన్నారు.

# వికలాంగుల మధ్య ఇంటూరి సందీప్ పుట్టినరోజు వేడుకలు







కందుకూరు,
కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ తన పుట్టినరోజు వేడుకలను, కందుకూరు పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఆదివారం జరుపుకున్నారు. బంధువులు, మిత్రులు, సన్నిహితులతో కలిసి పాఠశాలలో కేక్ కట్ చేసి, దివ్యాంగ విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుబ్బారెడ్డి సహా సిబ్బంది, వార్డు నాయకులు సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సందీప్ ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. సాయంత్రం విద్యార్థులందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య, కుమారుడు అవినాష్, గుర్రం రాజ్యలక్ష్మి,పార్టీ నాయకులు నల్లూరి సూర్యనారాయణ, ముప్పవరపు వేణు, గుమ్మ శివ మచ్చ మనోహర్ చల్లా మహేంద్ర, చుంచు వేణు కొండలరావు అత్తంటి శివకృష్ణ నాదెండ్ల మధు, కొండల్, లక్ష్మణరావు, చక్క కేశవ, బద్దిపూడి శికామణి పాల్గొన్నారు



## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా

నాగల్ గిద్ద)నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ద గ్రామ మండల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్ అధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి ఘనంగా జరిగింది. సావిత్రిబాయి జయంతి వేడుకలు సందర్భంగా పాఠశాలలో బోధిస్తున్న మహిళా ఉపాధ్యాయరాలైన వేంకట లక్ష్మి,శ్వేత, శేశికళకు శాలువాతో ఘనంగా సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ మల్గే రాజు, మాజీ ఎంపీటీసీ తాజా ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్ మాట్లాడుతూ అడబిడ్డలకు విద్యా ప్రదాత మహిళా చైతన్య స్ఫూర్తిస్త్రీల హక్కులకై పోరాడిన అదర్శమూర్తి,సామాజిక రుగ్మతలపైసాంఘిక దూరాచారాల నిర్మూలనకు పోరాడిన ధీరవనిత తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్తవిద్యావతి కవయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహామహురాలికి ఇవే మా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, లక్ష్మణ్, నర్సిములు, మండల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ రఫీ, లాలూ ముదిరాజ్, అనిల్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆ మహనీయురలి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించినారు.

## 195 వ సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

పుల్కల్ (ప్రతినిధి) సావిత్రి భాయ్ ఫూలే 195వ జయంతిని పురస్కరించుకొని ఉస్మానియాయూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో..జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఖదిజ్ఞాసి డా. ముప్పారం ప్రకాశం పాల్గొన్నారు. దేశంలో రాష్ట్రంలో మహనీయుల ఆశయాలు ఆలోచనలు తిరోగమానంగా అవుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సావిత్రి భాయ్ ఫూలే ఆలోచన ముందుకు తీసుకుళ్తున్న యూనివర్సిటీ విద్యార్థి నాయకులను అభినందించారు... యూనివర్సిటీ కేంద్రంగా మహనీయులు ఆశయాల సాధనకై హక్కుల ఉద్యమం నిర్మించాలని.. అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఎఫ్ ఎల్ యు యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్, జైభారత్ తెలంగాణ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి గణేష్ గల్లా, డి బి ఎస్ ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ దర్శన్, ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య, వివిధ విద్యార్థి ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్.వి అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, కందుకూరు నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో ఈరోజు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా రావులకొల్లు వెంకటేశ్వర్లు (=ఎ)ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆర్ వి ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే కుమారుడు సందీప్ కు ఆర్ వి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, అదేవిధంగా బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మంచిరాజు మురళీమోహన్, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వను పరిశీలించిన ఏఈ

రాయికోడ్ 03 డిసెంబర్)సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కాలువలు సరిగ్గా లేక చాలరోజులుగా దుర్గంధం వెదజల్లుతూ ప్రధాన రహదారిపై నుండి మురుగు నీరు పారుతుండడంతో వాహనదారులు, దుకాణాదారులు, ఇంటి యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో గ్రామ సర్పంచ్ బలమ్మోళ్ల రాధాతుకారం,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ తో కలిసి శనివారం అసిస్టెంట్ ఇంజనీరింగ్ (ఏఈ) దేవయ్య కాలువను పరిశీలించారు, ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపడతామని అలాగే గ్రామంలో ఎక్కడైనా ఇలాంటి సమస్యలు ఉంటే సర్పంచ్ కు,పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## మహాన్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు,
మహా న్యూస్ ఛానల్ ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మహా న్యూస్ యాజమాన్యం, సిబ్బంది, ప్రేక్షకులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.
కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, ఉన్నం వీరాస్వామి, పొడపాటి సుధాకర్, ముప్పవరపు వేణు, గొంది నర్సింగరావు, సవిడి బోయిన వెంకటకృష్ణ, మహా న్యూస్ రిపోర్టర్ కొంగల నాగరాజు, సూర్య దినపత్రిక డివిజన్ ఇంచార్జ్ షేక్ గౌస్, 10 టీవీ రిపోర్టర్ మాధవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల తగ్గింపుపై ఎమ్మెల్యే ఇంటూరి హర్షం



కందుకూరు,
రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అందుకు సంబంధించి ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 - 19 మధ్య కాలానికి సంబంధించి 4,498 కోట్ల ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలంటూ, ఏపీ ఆర్ సి ఇటీవల కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. అయితే ఆచార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారని ఎమ్మెల్యే తెలిపారు. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించారని చెప్పారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని 1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని, ఐదేళ్ల అరాచక పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి జేబులు నింపుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు 3.5 రూపాయలు వసూలు చేస్తే, తమ ప్రభుత్వం దాన్ని 1.5 రూపాయలకు తగ్గించిందని చెప్పారు. అలాగే జగన్ పాలనలో 5.19 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం 4.70 రూపాయలకి కొనుగోలు చేస్తుందని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో సోలార్ పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు రాయితీలు కూడా కూటమి ప్రభుత్వం కల్పిస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.

## ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన మహిళా కమిటీ



కందుకూరు అ
కందుకూరు నియోజకవర్గ ప్రజల కంటి వెలుగు కోసం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, పేద ప్రజల పట్ల తమకున్న సేవా నిరతిని చాటుకున్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి మా మహిళా కమిటీ తరఫున హృదయపూర్వక అభినందనలు. ఇటువంటి మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలు మీ ద్వారా జరగాలని కోరుకుంటున్నాము.
?అలాగే, సేవా పథంలో నడుస్తూ అందరి మన్ననలు పొందుతున్న యువ నాయకులు ఇంటూరి సందీప్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షస్తున్నాము. ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రజలందరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.



# ఉగ్రనరసింహారెడ్డి ప్రమాణ స్వీకారంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు











ఒంగోలు, అ
ఒంగోలు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం రాత్రి ఒంగోలులో జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , జిల్లాలోని సహచర శాసనసభ్యులు, పార్టీ సీనియర్5 నాయకులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. కందుకూరు చేసిన నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ప్రకాశం జిల్లా పట్టుకొమ్మ లాంటిదని, ఉగ్రనరసింహారెడ్డి సారధ్యంలో పార్టీ మరింత బలోపేతమై, 2029 ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ విజయకేతనం ఎగురవేస్తుందని నాగేశ్వరరావు అన్నారు. ఉగ్ర నరసింహారెడ్డితో పాటు పార్లమెంటరీ కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు.